క్లుప్తంగా

వేసవిలో జాగ్రత్తలు తప్పనిసరి



చలివేంద్రం ప్రారంభిస్తున్న శేఖర్‌రెడ్డి

కొత్తూరు: ప్రస్తుతం పెరుగుతున్న ఎండలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత శేఖర్‌రెడ్డి అన్నారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా ఆయన గ్రామంలో ఆదివారం తన సొంత ఖర్చులతో చలివేంద్రం ప్రారంభించారు. అనంతరం శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. పెరుగుతున్న ఎండల కారణంగా ప్రజలు అత్యవసరం ఉంటేనే ఇళ్ల నుంచి బయటకు రావాలన్నారు. ఎండలో ప్రయాణించేవారు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. వడదెబ్బకు గురైతే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎండలో బయటకు వచ్చేవారు తప్పనిసరిగా నీరు, పండ్ల రసాలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జంగయ్య, రవీందర్‌రెడ్డి, పాషా, తిరుపతిరెడ్డి, జాఫర్, కుమార్, ఖాజా, హైమాద్‌ఖాన్, మల్లేశ్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే గ్రామాల అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే కే.ఎస్.రత్నం



ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మొయినాబాద్‌రూరల్: గ్రామాల అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం అన్నారు. మండల పరిధిలోని అప్పారెడ్డిగూడ గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మధుసూదన్‌రెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ బీజేపీ అమలు చేస్తున్న పథకాలను వివరించారు. కేంద్రం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీఆర్‌ఎస్ వాడుకుందన్నారు. రానున్న ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించాలన్నారు. బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జిన్నారం నాగరాజు, గున్నాల గోపాల్‌రెడ్డి, పట్లోళ్ల ప్రభాకర్‌రెడ్డి, సురేశ్‌పవర్, శోభారాజు, రాజమల్లేశ్, మోహన్‌రెడ్డి, కృష్ణ, ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్, ఎల్లేశ్‌గౌడ్, రఘు, వెంకటేశ్, రాజేందర్, అశోక్‌యాదవ్, గోపాల్‌యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న విద్యార్థులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం ఇంద్రానగర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2002–2003 విద్యా సంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితులందరం ఒకచోట కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బాలకృష్ణ, విజయ్, కుమార్, జీవన్‌రావ్, రమేశ్, యాదయ్య, కవిత, లలిత, సరిత, భాగ్య, ప్రశాంతి, జగదాంబ పాల్గొన్నారు.

ఘనంగా మల్లన్న, బీరప్ప ఉత్సవాలు



స్వామివారి సన్నిధిలో ఎంపీపీ విజయలక్ష్మి, నాయకులు

చేవెళ్ల: మండలంలోని దామరగిద్ద గ్రామంలో మలన్న, బీరప్ప ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గ్రామస్తులు స్వామివార్లకు బోనాలు చేసి నైవేధ్యాలు సమర్పించారు. ఈ ఉత్సవాల్లో గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో బోనాల ఊరేగింపు వైభవంగా సాగింది. పూజా కార్యక్రమాల్లో చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, బీజేపీ నాయకులు అనంత్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కుంచం శ్రీనివాస్, అశోక్, మధుసూదన్‌రెడ్డి, గ్రామ నాయకులు యూత్‌సభ్యులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో సమస్యల తిష్ట

- నిరుపయోగంగా మరుగుదొడ్లు, మూత్రశాలలు
- అసంపూర్తిగా మినీ వాటర్ ట్యాంక్
- పట్టించుకోని ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు



నాగర్‌గూడ బస్‌స్టేషన్

షాబాద్: నిత్యం వందల సంఖ్యతో కిటకిటలాడే బస్టాండ్‌లో సమస్యలు తిష్ట వేశాయి. ఏళ్ల నుంచి ప్రయాణికులు సమస్యలతో సతమతమవుతున్నా పట్టించుకునే నాథుడే కరుయ్యాడు. నిత్యం 20 గ్రామాల ప్రజలు బస్సుల కోసం ఈ బస్టాండ్‌కే వస్తుంటారు. బస్టాండ్‌లో మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక మహిళలు, విద్యార్థినులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు.

షాబాద్ మండల పరిధిలోని నాగర్‌గూడ బస్‌స్టేషన్‌లో కనీస వసతులు లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. కూర్చోవడానికి సీట్లు లేవు. మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బస్టాండ్‌కు పూడూర్ మండలం కడ్మూర్ నుంచి చేవెళ్ల మండలం దేవరంపల్లి నుంచి షాబాద్ మండలం హైతాబాద్ నుంచి 20 గ్రామాల ప్రజలు ప్రతిరోజూ వస్తుంటారు. విద్యార్థులు కళాశాలలకు వెళ్లేందుకు ఈ బస్‌స్టేషన్‌కే రావాలి. కానీ కనీస వసతులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బస్‌స్టేషన్‌లో మౌలిక వసతులు కల్పించాలని ప్రయాణికులు, స్థానికులు కోరుతున్నారు. ప్రతీరోజు వందలాది మంది ప్రజలు ఈ బస్టాండ్ నుంచి రాకపోకలు కొనసాగిస్తారు. కానీ సమస్యల పరిష్కారానికి అధికారులు మాత్రం కృషి చేయడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు. దీని నిర్వహణ షాద్‌నగర్ డిపో సిబ్బంది చూస్తారు. సౌకర్యాలు కల్పించాలంటే అధికారులు వచ్చి పరిశీలించాలి. నాగరగూడలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మించి 20 సంవత్సరాలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నాగరగూడలో బస్టాండ్ సమస్యలకు నిలయంగా, ప్రయాణికులకు శాపంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



వృథాగా మరుగుదొడ్లు, మూత్రశాలలు

సమస్యలు పరిష్కరించాలి



బస్టాండ్‌లో సమస్యలు తిష్ట వేశాయి. పట్టించేకునేవారు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి కనీస వసతులు సమకూర్చాలి. బస్టాండ్‌లో ఉన్న మరుగుదొడ్లను, మూత్రశాలలను వినియోగంలోకి తీసుకురావాలి. ప్రయాణికులు, విద్యార్థుల ఇబ్బందులు తీర్చాలి.

–అబేద్, నాగర్‌గూడ

మౌలిక వసతులు కల్పించాలి



బస్టాండ్‌లో ప్రయాణికులకు మౌలిక వసతులు కల్పించాలి. ప్రయాణికులకు తాగునీరుతో పాటు కూర్చోవడానికి సీట్లు కూడా లేవు. గతంలో షాద్‌నగర్ డిపో అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలి. వర్షం వస్తే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

–ఈదుల కృష్ణాగౌడ్, మాజీ సర్పంచ్, నాగర్‌గూడ

బీజేవైఎం మండల కమిటీ ఎన్నిక



సభ్యులకు నియామకపత్రం అందజేస్తున్న కిరణ్, రాము

షాబాద్: మండల బీజేవైఎం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, బీజేవైఎం స్వచ్ఛ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు దాదె మహేశ్ ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులుగా రాఘవేందర్, శ్రీధర్, ఉపాధ్యక్షులుగా ఉపేందర్‌రెడ్డి, స్వామి, హరికృష్ణ, శ్రీవారీ, విక్రమ్‌రెడ్డి, మండల అధికార ప్రతినిధిగా శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శులుగా గోపాలకృష్ణ, నరేశ్, భాస్కర్, శ్రీశైలం, ఆంజనేయులు, శివారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులు కిరణ్, అరుణ్, భవదీశ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారు నూతన కమిటీకి నియామకపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమని దీమా వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రధాని మోదీతోనే దేశ భద్రత, అభివృద్ధి సాధ్యమని, చేవెళ్ల నియోజకవర్గ ప్రజలు అండగా ఉండి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తదితరులున్నారు.

సతీశ్‌కుమార్‌కు డాక్టరేట్



డాక్టరేట్ పట్టాను అందజేస్తున్న యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని హిమాయత్‌నగర్ సమీపంలో గల చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో డిజైనింగ్ ఆఫ్ డేటా సెక్యూరిటీ ఎక్రిప్ట్ ఆల్‌గరిథమ్ యూజింగ్ హైబ్రిడైజేషన్ ఆఫ్ ట్రెడిషనల్ ఎస్కోస్టాన్ మెథడ్స్ ఇన్ క్లౌడ్ ఎన్విరాల్‌మెంట్ అనే అంశంపై ప్రొఫెసర్ రమేశ్‌బాబు పర్యవేక్షణలో సతీశ్ కుమార్ పరిశోధన నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య డీమ్డ్ టూబీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు విక్రమ్‌రెడ్డి ఆయనను అభినందించి డాక్టరేట్ ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పరిశోధనలు ఎందరో నిర్వహిస్తారని అందులో కొన్ని సమాజానికి ఉపయోగపడేవి ఉంటాయన్నారు. పరిశోధనలు అనేవి పరిజ్ఞానం, నాణ్యతతో ఉంటే అవి ప్రజలకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేట్ అధికారి సాత్వికరెడ్డి, రిజిస్ట్రార్ రవీందర్, ఆచార్య జగదీశ్వర్, కిష్టఫర్, రాజు, పబ్లిక్ రిలేషన్ అధికారిగాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

షాబాద్: ఆధ్యాత్మిక చింతనతో ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత లభిస్తుందని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి పామెన భీంభరత్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని మద్దూరు ఊరడమ్మ, మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో వారు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. వేద పండితులు ఆధ్వర్యంలో వారు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ రవినాయక్, టీపీసీసీ కార్యదర్శులు పీసరి సురేందర్‌రెడ్డి, రాంరెడ్డి, మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, పొన్న జయమ్మ వెంకట్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, సుధాకర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, గ్రామస్తులు, తదితరులున్నారు.



భీంభరత్‌ను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, తదితరులు

ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలి



జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

షాబాద్: ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి గ్రామంలో ఉప్పల మైసమ్మ, మాతా అమ్మవారి విగ్రహ నూతన ఆలయ

ఖర ప్రతిష్ఠాపన మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మూల నక్షత్రయుక్త వృషభ లగ్నంలో యంత్ర ప్రతిష్ఠాపన, విగ్రహ ప్రతిష్ఠాపన, ప్రాణప్రతిష్ఠ, నేత్రోన్మీళనము, బలిహరణ, సమాధిహోమం, పూర్ణాహుతి, మహామంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో అవినాశ్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఆయనను సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొలన్ ప్రభాకర్‌రెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

యాచారం: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని యాచారం సీఐ శంకర్‌కుమార్ హెచ్చరించారు. ఆదివారం సాగర్‌రోడ్డుపై యాచారం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. నిబంధనల ప్రకారమే డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. అక్రమంగా మద్యం సరఫరా చేయరాదని, ఇంట్లో కూడా అధిక నిల్వలు ఉంచరాదన్నారు. గ్రామాల్లో ప్రశాంత ఎన్నికలు జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా కష్టపడాలి



కేశవగూడలో ప్రచారం నిర్వహిస్తున్న రాము, తదితరులు

బీజేవైఎం స్వచ్ఛ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము

షాబాద్: ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు నిరంతరం కష్టపడాలని బీజేవైఎం స్వచ్ఛ్ భారత్ సెల్ రాష్ట్ర కన్వీనర్ రాము పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని కేశవగూడ, షాబాద్, సంకెపల్లిగూడ తదితర గ్రామాల్లో బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి మద్దతుగా ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కార్యకర్తలు సమష్టిగా విజయానికి కృషి చేయాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధిస్తుందని దీమా వ్యక్తం చేశారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పేద, బడుగువర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. చేవెళ్ల పార్లమెంటు స్థానంలో అత్యధిక మెజార్టీతో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయ ఢంకా మోగించడం ఖాయమన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల ముందుకు వచ్చే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓటు వేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పక్కాగా బీజేపీ విజయమని ఖాయమని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్, రవీందర్, నరేశ్, రాజేశ్, వినయ్, రాజు, నరేశ్, సాయి తదితరులున్నారు.

చేవెళ్లలో కాంగ్రెస్ గెలుపు ఖాయం



ప్రచారం నిర్వహిస్తున్న రాజశేఖర్‌రెడ్డి, తదితరులు

శంకర్‌పల్లి పీఏసీఎస్ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపు ఖాయమని, చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని శంకర్‌పల్లి పీఏసీఎస్ డైరెక్టర్ కాడిగారి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని మహాలింగాపురం గ్రామంలో ఆదివారం రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార ర్యాలీ నిర్వహించారు. గ్రామంలో ఎడ్ల బండితో రోడ్‌షో చేశారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకొని ఎడ్ల బండిపై తిరుగుతూ ప్రజలను కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు ప్రతీ పేదవాడికి అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేస్తోందన్నారు. ఆగస్టు 16 వరకు రైతులకు 2లక్షల రుణమాఫీ చేసి తీరుతారన్నారు. పార్లమెంట్‌కు చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డిని పంపించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరిద్దామని చెప్పారు. మండలంలోని మోకిల, శంకర్‌పల్లి మండల కేంద్రాల్లో వారు ప్రచారం నిర్వహించారు.

నిరుపేదల సంక్షేమమే ధ్యేయం

ఇంటింటి ప్రచారంలో బీజేపీ నాయకులు



కుమ్మెరలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

చేవెళ్ల: నిరుపేదల సంక్షేమమే బీజేపీ ధ్యేయమని, పీఎం మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చేవెళ్ల ఎంపీపీ ఎం.విజయలక్ష్మి, నాయకులు అన్నారు. మండలంలోని ధర్మాసాగర్, కుమ్మెర గ్రామాల్లో వారు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి బీజేపీకి ఓటు వేయాలని కోరారు. కేంద్రంలో పీఎం మోదీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు బీజేపీకి ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు వారికి ఓట్లు వేసే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ప్రజలు విశ్వసించడం లేదన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం కష్టపడి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పార్లమెంట్ ఎంపీగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపుతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ బీజేపీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అనంత్‌రెడ్డి, వైభవ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, సామా మానిక్యరెడ్డి, అభిలాశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం



పార్టీలో చేరుతున్న మాజీ సర్పంచ్ స్వరూప, మాజీ ఉపసర్పంచ్ ఆంద్రూ తదితరులు

చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్

చేవెళ్ల: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి పామెన భీంభరత్ అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని పిల్లిగుండ్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ జంగంపేట సత్యనారాయణరెడ్డి, యూత్ కార్యదర్శి జె.కాంత్‌రెడ్డి గ్రామ నాయకులతో కలిసి మండల నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం భీంభరత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయిపోయిందని వారంత కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారు పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. కష్టపడి పనిచేసిన వారికి పార్టీ తగిన ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. పార్టీలో చేరిన వారిలో డి.రమేశ్, భూపాల్‌రెడ్డి, విఠలయ్య, శ్రీధర్‌రెడ్డి, రఘువేందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, కావలి కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, చంద్రశేఖర్, కిష్టయ్య, పరమేశ్, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన చిలుకూరు మాజీ సర్పంచ్ స్వరూప

మొయినాబాద్: మండల పరిధిలోని చిలుకూరు మాజీ సర్పంచ్ గునుగుర్తి స్వరూప, మాజీ ఉపసర్పంచ్ ఆంద్రూ సుమారు వందమంది కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం కాంగ్రెస్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి భీంభరత్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు జ్యోతి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి భారీగా చేరికలు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ సుధాకర్‌రెడ్డి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలందించాలి

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు: వైద్యులు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలను పొందాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సూచించారు. వ్యాపార దృక్పథంతో కాకుండా మానవత దృక్పథంతో వైద్యులు పని చేయాలని ఆయన కోరారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం డాక్టర్ శివ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యూ లైఫ్ హాస్పిటల్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్యులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని కోరారు. మారుమూల గ్రామాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రి స్థాయి పెంచి నిరంతరం ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ప్రైవేటు ఆస్పత్రులు ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అనితవిజయ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ జంగయ్య, కెఎస్‌ఆర్ సేవాదళం అధ్యక్షుడు మెకానిక్ బాబా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు మానయ్య, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కృష్ణనాయక్, పరమేశ్, ఖాదర్, ఖరీం, ఫరీద్, ఫిరోజ్, మహేశ్, కుమార్, సుధాకర్, నరేశ్, జగన్, రమేశ్ పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

వాల్ పోస్టర్ విడుదల

బడంగ్‌పేట్: మేడేను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం బాలాపూర్‌లోని శివాజీచౌక్ వద్ద ఏఐడబ్ల్యూటీయూ(ఆల్ ఇండియా వర్కర్స్ ట్రేడ్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ నాయకులు వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భారత కార్మిక సంఘాల ట్రేడ్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఆర్ ఝాన్సీ, సహాయ కార్యదర్శి బి భాను ప్రసాద్‌లు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కార్మిక సంఘాలు కార్మిక సమస్య పరిష్కారాలకు ఏకం కావాలన్నారు. కలిసివచ్చే కార్మిక సంఘాలను కలుపుకుని కార్మిక హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. దేశంలో సామాజిక ఆర్థిక రాజకీయ సమానత్వం కావాలంటే కార్మిక శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. చికాగో నగర పోరాట ఫలితమే రోజుకు 8 గంటల పనిదినాలని గుర్తు చేశారు. పోరాడితే పోయేదేమిలేదు బానిస సంకెళ్లు తప్ప అని మరోమారు గుర్తు చేశారు. పరిశ్రమల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతన జీవోలను తక్షణమే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల కార్యదర్శి నవీన్‌కుమార్, పి సంధ్యారాణి, నాగేంద్రమ్మ, లక్ష్మీనారాయణ, ఇంద్రాల శేఖర్, జ్యోతి, మండల కమిటీ సభ్యులు ఉన్నారు.